**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 269 | బుధవారం 30-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

**పహల్గామ్ ఘటన..పరిణామాలపై చర్చ**

**భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు**

**చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి**

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్29:** మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

**దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న**

**పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు**

**పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాల నుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేఛ్ఛ

**సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ**

**భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం**

**ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన**



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందు కు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లుతెలుస్తోంది.

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

**ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ**

**హైదరాబాద్,ఏప్రిల్29:** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించ నున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.



## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్,ఏప్రిల్29:** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది.

## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

**- రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం - భూభారతి అవగాహన సద్సులో మంత్రి పొంగులేటి**




**వరంగల్,ఏప్రిల్29:** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**- ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు**

**- మంత్రి సీతక్క వెల్లడి**

**వరంగల్,ఏప్రిల్29:**

ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు.

## ఎంజె పి ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపాల్ జయశ్రీ

**తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, ఏప్రిల్ 29:**

ఇటీవల ప్రభుత్వం వెల్లడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సీనియర్ ఇంటర్ లో 83 శాతం, జూనియర్ ఇంటర్ లో 78 శాతం, వృత్తి విద్య కోర్సులో 97 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రవేట్ కళాశాల కు నడుస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ప్రకటన వెలుబడింది. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, ఏం ఇసి, సిఈసి, హెచ్ఇసి, వంటి రెగ్యులర్ కోర్సులతో పాటు ఏ సిపి, సిజీ, యానిమేషన్, పి టి టి సి, సిజిటి, ఎంహెచ్డబ్ల్యూ, ఎం ఎల్ టి, ఫిజియోథెరపీ వంటి వృత్తి విద్య కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ సంవత్సరం పదవ తరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మే12వ తేదీ లోపు ఎం జె పి టి బీసీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్. తెలంగాణ. జీవో వి. ఇన్ వెబ్సైట్ నందు ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించాలని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల, బాలికలు నెక్కొండ ప్రిన్సిపాల్ కోరారు.

## కలెక్టర్‌పై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 29**

రామన్నపేట మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సులో మంగళవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణిని తీసుకొచ్చి చాలా పొరపాట్లు చేసిందని వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ లేకుండా చేసిందని, ఆ వ్యవస్థ బాగాలేదని ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చాలా బాగా ఉందని మీరందరూ స్టేజి ముందు కూర్చున్న వారు చప్పట్లు కొట్టాలని ఒక కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరించడం తగదని మండిపడడం జరిగింది. అనంతరం రజతోత్సవ సభఅయిపోయిన వెంటనే కేసీఆర్ పై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరోపణలు చేయడం సరికాద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేసీఆర్ సభలో ఎండగట్టార న్నారు. తెలంగాణ ప్రజలను దగా చేసి, బీఆర్ఎస్ పార్టీపై, కేసీఆర్ పై ఆరోపణలు చేయడం విచారకరమ న్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయలేక గ్రామా ల్లోకి వెళ్లాలంటేనే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు వణుకు పుడుతుందన్నారు. ఈ వణుకు చూసే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేక కాంగ్రెస్ పార్టీ చేతులెత్తింసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎండి అమీర్, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బత్తుల వెంకటేశం, కోనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల నరేందర్, ఆవుల శ్రీధర్ ,లవణం రాము, బత్తిని నాగరాజు, నోముల లింగస్వామి, కర్రె శీను, కుక్కు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మహాసభలకు బయలుదేరిన నాయకులు

**యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 29**



అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలు యాదగిరిగుట్టలో జరుగు మహాసభకు బయలుదేరిన ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి జండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వార సత్వాన్ని పుణికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలకు వేదికగా ముందుకు సాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్ , ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి, మచ్చ లక్ష్మీనారాయణ, నాయకులు మేడి దేవేందర్, నార్కట్పల్లి మచ్చ గిరి, మామిడికాయల నరేష్ , నూకల ఉదయ్, అంతటి రాము, చిరబోయిన శంకర్ , రచ్చ శివరాజ్, బొడ్డు గౌతం, కందుకూరి సాయి తేజ, బాలగోని మచ్చగిరి ,ప్రశాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పిఎస్ఎస్ లోపూర్వ విద్యార్థుల సమ్మేళనం

### బాల్య స్మృతులు నెమరు వేసుకున్న 2009-10 సం" బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు

**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 29**



మండల కేంద్రంలోని నెల్లికుదురు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2009-10 సంవత్సరం 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాల్య స్మృతులను నెమరు వేసుకోవడంతోపాటు ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తులు, వారి కుటుంబ వివరాలు తెలియజేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం వారికి విద్యను అభ్యసించిన ఆలునాటి గురువులను శాలువాలతో సత్కరించి మేమంటో లను అందజేశారు. గురువులు వారికి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఆటపాటలతో కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రవి, రమేష్, రాజిరెడ్డి,, శ్రీను ,పార్వతి, అంజలి, శోభ,తిరుమల ,శంకర్ ,యాక స్వామి, యాకూబ్ రెడ్డి తదితరులున్నారు.

### బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

### మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్




**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 29**

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని బడి తండా, సౌల్ల తండా, ఎర్రబెల్లి గూడెం గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ర్యాలీగా గ్రామపంచాయతీ వరకు చేరుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిహెచ్ వెంకటేశ్వర్లు లతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి చేస్తోందని దీంతో పేద ప్రజల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని అందుకే లౌకిక శక్తులన్నీ ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు జాతీయ కాంగ్రెస్ పార్టీ తో కలిసి ఉద్యమించాలని ప్రజలను కోరారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు సేవ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఉపాధి హామీ, అటవీ హక్కు చట్టం, తోపాటు అనేక ఆర్థిక సంస్కరణలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. దేశ భవిష్యత్తును మార్చే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు బొమ్మెర అశోక్ గౌడ్, బండారు మల్లయ్య, పొనుగోటి రామారావు,గుగులోతు నరేష్, మండల నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, నాయిని శ్రీపాల్ రెడ్డి, ఆకుతోట సతీష్, గుండెబోయిన అశోక్ యాదవ్, సొంటి రెడ్డి అశోక్ రెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి, పొనుగోటి కిషన్ రావు, పనికర విజేందర్ భూముల శ్రీనివాస్, వంగాల ఈశ్వర్, గడ్డం వేణు, చెడుపాక నరేష్, శీలం మధు, గాదె అశోక్, ఆయా గ్రామాల నేతలు తదితరులున్నారు.

## ఆలేరు గ్రామాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుపుతాం

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్**

**ఆలేరు చెరువు గండి మరమ్మత్తు పనులు ప్రారంభం**

**నెలలోపే పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులకు ఆదేశాలు జారి**



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 29**

మండలంలోని ఆలేరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆలేరు గ్రామంలో గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట తెగి గండిపడడంతో దానిని పునర్నిర్మాణం కోసం 50 లక్షల వ్యయంతో చేపట్టే మర్మమత్తు పనులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా నేత నాయిని సత్యపాల్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ మాసంలో కురిసిన వర్షాలకు మండలంలోని ఆలేరు, రావిరాల రాజుల కొత్తపల్లి గ్రామాల పెద్ద చెరువులు గండ్లు పడి చెరువులు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతు కోసం అధికారులతో కలిసి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేశామన్నారు. అందులో భాగంగా ఆలేరు పెద్ద చెరువు మరమ్మత్తుకు 50 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. పనులను నెలలోపే పూర్తి చేసి పంట పొలాల కు అందించే సాగునీరు కు దోహదం చేయాలన్నారు. బారసానేతలు చెరువుల పండుగ పేరుతో నిధులు దుబారా చేశారని ఎద్దేవ చేశారు. అవాకులు, చెవాకులు పేలుతున్న వారస నేతలకు మరమ్మత్తు చేసి చూపడమే సరైన సమాధానం అవుతుందన్నారు. నిర్మాణానికి రైతులు తగిన సహాయ సహకారాలు అధికారులకు అందించాలని కోరారు. త్వరలోనే రావిరాల రాజుల కొత్తపల్లి చెరువుల మరమత్తు పనులకు శ్రీకారం చుడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి ఈ రాందాస్ నాయక్, ఏ ఈ ఆకుల సుష్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలేరు మల్లేశం, గుగులోత్ భాస్కర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, మండల నేతలు ఆకుతోట సతీష్, పెరుమాండ్ల మల్లేశం, శంకర్ గౌడ్ వివిధ గ్రామాల నేతలు తదితరులు ఉన్నారు.

### తల్లిదండ్రులు బాల్యవివాహాలపై

## అవగాహన కలిగి ఉండాలి

### ఐసిడిఎస్ సి డి పి ఓ కమలాదేవి

**రాజుల కొత్తపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు**



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 29**

సమాజంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ తొర్రూరు ప్రాజెక్టు సిడిపిఓ కమలాదేవి సూచించారు. మంగళవారం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహన లోపంతో ప్రభుత్వం ఆదేశాలు సైతం లెక్కచేయకుండా బాల్యవివాహాలు చేస్తున్నారని తద్వారా ఆడపిల్లలు చిన్న వయసులోనే మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మాయికి 18 అబ్బాయికి 21 సంవత్సరాలు నిండితేనే వివాహం చేయాలని చట్టం చేశారన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై భారత శిక్షాస్మృతి ప్రకారం జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. బాల్యవివాహాల వల్ల అంగ్ల వైకల్యం తోపాటు పోషక లోపంతో జన్మించే పిల్లలు మృత్యువాత పడుతారన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తున్నట్లు మీకు తెలిస్తే 10 98 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించినట్లయితే బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుం దన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు పిల్లలను ఆడ మగ తేడా లేకుండా పెంచాలని, ఉన్నత విద్య అందించాలని తద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మల్లీశ్వరి, ఎం.ఎల్.హెచ్.పి సంధ్య, పంచాయతీ కార్యదర్శి యాకూబ్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ సారమ్మ, ఎల్లమ్మ, పద్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

## భూ భారతి చట్టం రైతులకు చట్టం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట :తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 29**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ భూభారతి చట్టం రైతులకు చుట్టమని, ధరణి దండగా భూ భారతి పండుగ అని అన్నారు. రామన్నపేట మండలంలోని కల్యాణ లక్ష్మి ద్వారా మంజూరైన 32 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 87 చెక్కులను బాధితులకు అందజేశారు. రామన్నపేట బస్టాండ్ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 29**

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన గాదె ఉపేందర్ మసూర కుమారుడు కూతురు పట్టు వస్త్రాలు అలంకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గాదం పారిజాత, ముకుంద, మాజీ సర్పంచులు డోగ్గిపర్తి జానకి రాములు, కట్ట యాదయ్య ,టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం, నాయకులు ఆవుల నరేందర్, ప్రభాకర చారి, మేకల రాములు, కర్రె శీను ,ఉయ్యాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మజ్జిగ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధిః ఏప్రిల్ 29**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎండ తీవ్రతతో రైతులు ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎదుళ్లగూడెం గ్రామంలోని పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ఎండకు ధాన్యం దగ్గరే ఉండి ఆరబెట్టి చూసుకోవాల్సి వస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురవకుండా చల్లని మంచి నీరు, నీడ కోసం టెంట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తొందరగా తూకాలు చేసి వెంటనే ఎగుమతులు చేయాలని అన్నారు. రైతు వెంకటేష్ సహకారంతో అందజేసిన మజ్జిగను కలెక్టర్ స్వయంగా రైతులకు పంపిణీ చేసి రైతు వెంకటేష్ ను అతని తండ్రిని కలక్టర్ శాలువాలతో సన్మానించారు. గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మజ్జిగ సరఫరా చేయాలని సూచించారు.

## దుర్గమ్మ పండగ కు హాజరైన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



తొవ్వ, నర్సంపేట, ప్రతినిధి, ఏప్రిల్,29:

నర్సంపేట రూరల్ మండల నాయకులు బట్టు మదన్ ఆహ్వానం మేరకు బొజ్జనాయక్ తండాలో దుర్గమ్మ పండుగకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా కౌన్సిల్ మేంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, బూత్ అధ్యక్షులు వీరన్న, సన్నిహితులు, మిత్రులు, ఆత్మీయులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

**బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 29.**



బయ్యారం మండలానికి చెందిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,మండల యూత్ అధ్యక్షులు,మండ నాగరాజు కలిసి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ నీ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఉదయ్ భాను చిబ్,జక్కిడి శివ చరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి యదేచ్చగా తూట్లు

**కాంట్రాక్ట్ పనులకు ప్రభుత్వ అధికారులు మట్టికి పర్మిషన్ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి**

**ఇసుకకు సిమెంటుకు కంకర కు నీటికి డబ్బులు చెల్లించి మట్టికి మాత్రం చెల్లించకపోవడం దాగి ఉన్న రహస్యం ఏమిటి**




**తొవ్వ, నర్సింహులపేట, ఏప్రిల్. 29**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో కాకతీయులనాటి గొలుసుకట్టు చెరువులు కుంటలలో అడ్డు అదుపు లేకుండా అక్రమ మట్టి తోలకాలు చేస్తున్న మాఫియాకి సహకరిస్తున్న రెవిన్యూ, మైనింగ్, నీటిపారుదల శాఖ తో పాటు అధికార పార్టీ నాయకులు అండదండలతో మండలంలోని పలు గ్రామాలలో రాత్రి పగలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా చెరువులలో కుంటలలో పది పదిహేను ఫీట్ల లోతు జెసిబి లతో గుంతలు తీసి ట్రాక్టర్ ట్రిప్పుకు 600 నుండి 700 రూపాయల వరకు అమ్ముతున్న వైనం, తీసిన గుంతలలో వర్షాకాలంలో సమృద్ధిగా నీరు చేరి ఏది గుంతో ఏది చెరువు తెలియక సరదాగా ఈతకెల్లి పిల్లలు ప్రాణాలు వదిలిన సంఘటనలు కోకోల్లోలు, మండల కేంద్రంలోని చిత్తుకుంటలో 2023 ఏప్రిల్ 26 చేపలు పట్టుటకు వెల్లి కొండ్రెడ్డి అశోక్ రెడ్డి అనే యువకుడు ప్రాణాలు పోయిన సంఘటన పాఠకులకు విధితమే, జెసిబి లతో లోతైన బొందలు తీయడం వలన ఆ ప్రాంత చెరువులు కుంటలు అగాధాలుగా ఏర్పడి అమాయకుల ప్రాణాలు పోతున్నాయి, ఇదంతా జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు కళ్ళు ఉండి కూడా చూడలేని కబోదిలాగా ప్రవర్తిస్తున్న తీరు, సహజ సంపదలైన చెరువులను కుంటలను రక్షించవలసిన ప్రభుత్వ అధికారులే, (భక్షించే )మట్టి మాఫియాకి వంత పాడడం, ఇది చూస్తున్న సామాన్య ప్రజలను సైతం విస్మయానికి గురిచేస్తుంది, ఎవరైనా సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు అధికారులను ప్రశ్నిస్తే ఇది మా శాఖ పరిధిలోకి రాదు, రెవిన్యూ శాఖ పరిధిలోకి వస్తుందని, వారిని అడిగితే, ఇరిగేషన్ శాఖ పరిధిలోకి వస్తుందని, వారిని అడిగితే మైనింగ్ శాఖ పరిధిలోకి వస్తుందని, ఒకరి మీద ఒకరు నెపం వేసుకొని తప్పించుకునే ధోరణిలో వ్యవహరిస్తున్నారు తప్ప మట్టి మాఫియాను కట్టడి చేయడంలో విఫలం అవుతున్న ప్రభుత్వ అధికారులు, మట్టి మాఫియాను మందలించి అడిగితే, మండలంలోని పలు గ్రామాలలో ఎన్నో అక్రమ దందాలు జరుగుతున్నాయని మమ్మల్ని అడగడానికి మీరెవరు అని వాటిని అడ్డుకట్టెయ్యండి అప్పుడు మేము ఆప్తామని తల బిరుసుతో సమాధానాలు ఇస్తున్నారు, మాకుఅధికార పార్టీ మండల నాయకుని అండదండలు పుష్కలంగా ఉన్నాయి మీరు ఏం చేస్తారో చేసుకోండి అని కరాకండిగా సమాధానం ఇస్తున్నారు, కాకతీయుల కాలం నుండి వస్తున్నటువంటి సహజ సంపద అయినటువంటి చెరువులలోని కుంటలలోని సారవంతమైన మట్టిని ఇదేవిధంగా తరలించకపోతుంటే రేపటి భవిష్యత్ తరాలకు ఇప్పటి తరం వారు ఏం సందేశం ఇస్తున్నట్లు, భవిష్యత్తులో వారు ఒకప్పుడు మా గ్రామాలలో చెరువులు కుంటలు ఉండేవట అని చెప్పుకునే దుస్థితిని మనం కల్పించిన వాళ్ళం అవుతున్నాం, మండలంలోని చిత్తూకుంటలో సోమవారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మట్టితోలకాలు జరిగినాయి. విషయం తెలిసిన మీడియా వారు అక్కడికి వెళ్లి ప్రశ్నించగా, మేము ఇరిగేషన్ డి.ఈ తో పర్మిషన్ తీసుకున్నాం అంటూ చెప్పి 10ట్రిప్పులు సిసి రోడ్లకు 40-50 ట్రిప్పులు ప్రైవేటు వ్యక్తులకు అమ్మడంతో డి. ఈ కి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో స్థానిక తహసీల్దారుకి సమాచారం అందించగా వెంటనే స్పందించిన తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, సిబ్బంది అక్కడికి చేరుకొని మట్టి తోవ్వకాలు నిలిపి వేయడంతో సి. సి రోడ్లకు ఎడ్జిలు పోయడానికి మరియు రోడ్లపై కట్టలు కట్టడానికి అలాగే సి సి రోడ్లు పోయడానికి లేవలింగ్ కొరకు మట్టి తోలుకుంటున్నారు. వారు మట్టి తోలడం వల్ల కుంటలు కూడా పూడిక తీసినట్లు అవుతుంది అని సి సి రోడ్ల కాంట్రాక్ట్ దారులకు వత్తాసు పలుకడంతో అధికార పార్టీమండల నాయకులు సైతం మీడియా వారిని లెక్క చేయకుండా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ నిధులతో కాంట్రాక్ట్ చేసే సిసి రోడ్లకు మట్టి తోలకాలు ఉచితమా, ఇసుక, కంకర, సిమెంట్ అన్నింటిని ప్రభుత్వ నిధులచే ఖరీదు చేస్తే మట్టికి మాత్రం ఖరీదు చేయనవసరం లేదా? ఇట్టి విషయాలపై పలువురు ప్రజలు అధికారులకు కాంట్రాక్టర్లకు మధ్య ఏమైనా జరుగుతుందా అనే కోణంలో ఎవరికి తోచినట్లు వారు అను కోవడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసి రోడ్ల పేరుతో చేస్తున్న అక్రమ మట్టి దందాను అరికట్టి సహజ సంపదను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తుంగూర్ గ్రామంలోసరస్వతి పుత్రిక

**ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి**

**2,వ ర్యాంకు. 994మార్కులు.**

**ఇంజనీర్ గ ఎదగాలని ప్రణతి కల**

**ఆడపిల్లలతల్లితండ్రులకు ఆదర్శం ప్రణతి తల్లితండ్రి**

**ఎంపీసీ గ్రూపు లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన తుంగూర్ బాలిక...**

**జగిత్యాల ప్రతినిధి- నేటి ఉదయం**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన బాలిక మంగళ వారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. వివరాల్లోకి వెళితే తుంగూరు గ్రామానికి చెందిన కొల్లూరి ప్రభాకర్ జయ దంపతుల చిన్న కూతురు కొల్లూరి ప్రణతి కరీంనగర్ లోనీ ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్లో చదువుతుంది. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు 994 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ప్రణతి తల్లిదండ్రులు తెలియజేశారు. మారూముల గ్రామానికి చెందిన ప్రణతి ఉత్తమ ఫలితాలు సాధిం చడంతో గ్రామస్తులు అభినందించారు. ప్రణతి తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తమ కూతురు చదువుల్లో ఎప్పుడూ ముందు వరుసలో ఉండేదని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని తెలిపారు. ప్రణతి మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో ఉన్నత చదువులు చదివి మంచి ఇంజనీర్ గా ఎదిగి ఉన్నత స్థాయిలో నిలబడాలన్నది తన లక్ష్యమని మంచి ఉద్యోగం సాధించి ఇంత గొప్పగా చదివించడానికి కష్టపడుతున్న తన తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటానని తాను ఒక ఆడపిల్లలా కాకుండా ఏది కావాలంటే అది కోరుకున్న చదువు చదవడానికి అనునిత్యం ప్రోత్సహిస్తూ తనకు అండదండగా నిలబడుతున్న తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా మంచిగా చూసుకుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇంతటి ర్యాంకు రెండవ ర్యాంకు రావడానికి నా యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమైందని ప్రణతి తెలిపింది.

## చిన్నాపూర్ ఎస్సి కాలనిలో నీటి సమస్యకు పరిష్కారం

**బోర్ వేయించిన ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ లో ఎస్సి కాలనిలో నీటి సమస్య ఉండగా బోర్ వేయించి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బోర్ వేయించి తాగు నీటి సమస్యకు పరిష్కారం చూపారు. చిన్నాపూర్ గ్రామంలో ఎస్సి కాలానిలో త్రాగే నీటి సమస్య ఉందని బోర్ వేయించాలని ఎస్సి, ఒడ్డెర కాలానివాసులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించగా స్పందించినా ఆయన మంగళవారం బోర్ వేయించారు. ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నాపూర్ గ్రామస్థులు, ఎస్సి కాలనీ వాసూలు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృత్షతలు తెలిపారుఈ కార్యక్రమంలో చందయ్యాపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, నాయకులు పూజల కనుకయ్య,బుర్ర రమేష్, గట్టు గంగయ్య, గడ్డం నారాయణ వర్మ, దమ్మ లక్ష్మణ్, రంజిత్, నర్సయ్య, నాగరాజు, రాజేశం, ఇడగొట్టు నర్సమ్మ, భారతి,కొడిమ్యాల రాజయ్య, కలమడుగు ఇందయ్యా, శ్రీనివాస్, గజ్జెల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ఘనంగా సన్మానం

**జగిత్యాల**




ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గంగంపేట్ కి చెందిన అబ్దుల్ రాయన్ 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకును సంపాదించి, ఈ అసాధారణ విజయాన్ని పురస్కరించుకొని అబ్దుల్ రాయన్ ఘనంగా సన్మానించిన అల్-ఉమర్-వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థి తండ్రి అబ్దుల్ మొబిన్ అల్-ఉమర్-వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎండి జకీర్ మౌలానా,వైస్ ప్రెసిడెంట్ ఎండి వాజిద్, వైస్ ప్రెసిడెంట్ ఎండి ఇర్ఫాన్,క్యాషర్ ఎండి మోసిన్,జనరల్ సెక్రెటరీ ఎండి అలీముద్దీన్,ఎండి మాజిద్,ఎండి షకీల్,ఎండి వసీమ్ అక్రమ్ పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

బుధవారం 30 ఏప్రిల్ 2025 పేజీలు 2


## నేడు విజయవాడకు సిఎం రేవంత్

### దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు

**హైదరాబాద్,ఏప్రిల్29:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు..

# సౌకర్యాలు ఉన్నా..
# ఆదరణ కరువు

**జగిత్యాల, ఏప్రిల్ 29:** అర్హత కలిగిన ఉపాధ్యాయులు..సొంత భవనాలు..చక్కటి సదుపాయాలు...సాంకేతిక బోధనకు పెద్దపీట...వెరసి ప్రభుత్వ పాఠశాలలు ప్రత్యేకతను చాటుతున్నాయి. కానీ విద్యార్థుల సంఖ్య పరంగా మాత్రం అనేక ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడుతున్నాయి. గతంతో పోలిస్తే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. తల్లిదండ్రుల ఆలోచనా ధోరణిలో కూడా మార్పు రావాల్సి ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలంటూ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి ఇటీవల ఉపాధ్యాయ సంఘాలకు, ఉపాధ్యాయులకు సూచించడంతో సమష్టిగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. మౌలిక సదుపాయాల కల్పన, మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడానికి మొగ్గు చూపడానికి కారణాలను అన్వేషిస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుపై దృష్టి సారించింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడేలా చేయడానికి కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఆకట్టుకునేలా వినూత్న శైలిలో బోధన చేయడానికి ప్రాధాన్యం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుండడం తల్లిదండ్రులకు వివరించే ప్రయత్నాలు చేయడంపై దృష్టి సారించారు.



# తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

### - ఎంత ధాన్యం కొన్నారో లెక్కలు చెప్పండి - బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు

**సూర్యాపేట,ఏప్రిల్29:**
తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు విలన్ గానే తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది.. 16 నెలల్లో సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వచ్చాయని ఆరోపించారు. ఒక్క ఏడాదిలోనే గురుకుల పాఠశాలల్లో 90 మంది విద్యార్థులు చనిపోయారు అని చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపాలని సూచించారు. ఈ రోజు వరకు ఎంత ధాన్యం కొన్నారో ఉత్తమ్ కుమార్ లెక్క చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఎన్ని వడ్లు కొన్నారు?.. ఎంత బోనస్ ఇచ్చారో చెప్పాలన్నారు. చెప్పకపోతే మీరు రండలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద ఎందుకు ఏడుస్తున్నారు.. కేసీఆర్ మీకు సంవత్సరం పైనే సమయం ఇచ్చారని జగదీష్ రెడ్డి తెలిపారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభపై ప్రజల్లో చర్చ జరుగుతోంది అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

ఇక, సభకు వచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు.. బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పేరు కేసీఆర్ చెప్పలేదని సీఎం బాధపడుతున్నారనిఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తు పెట్టుకోవడం లేదని సెటైర్లు.. ఇక, తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పేరు ఎత్తితే వాళ్ళను నక్సలైట్ల పేరుతో కాంగ్రెస్ కాల్చి చంపింది అని గుర్తు చేశారు. చంద్రబాబు చేతిలో నడ్డి విరిగిన కాంగ్రెస్ 2004లో టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంది.. యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును టీఆర్ఎస్ పెట్టించింది.. కేసీఆర్ తిడుతున్న వాళ్ళు నాడు సమైక్యాంధ్ర తొత్తుల కింద ఉన్నారు అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన రిపోర్ట్ నిజమని నిరూపించు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీమంత్రి జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారోనని మీరు, ప్రజలు ఎదురు చూశారు.. అసెంబ్లీలో పిల్లల్ని ఏం పీకలేకపోతున్నారు.. అవతలి టీమ్ బలహీనంగా ఉందని పిల్లల్ని అసెంబ్లీకి పంపుతున్నారు.. కేసీఆర్ ఏ టైంకి, ఎట్లా రావాలో అసెంబ్లీకి వస్తారు.. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చారు.. 41 వేల కోట్లు రుణమాఫీ అని చెప్పి 21 వేల కోట్లు చేశామని చెప్పారు.. ఇప్పుడు రైతు రుణమాఫీ పూర్తి అయిందని అంటున్నారు.. బీఆర్ఎస్ సభను చూసి లాగులు తడుపుకుంటున్నారని సెటైర్లు వేశారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోనరావుపేట:ఏప్రిల్

మండలంలోని నిజామాబాద్ గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న విప్ కలెక్టర్ భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు కోనరావుపేట మండలం నిజామాబాద్ రైతువేదికలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర మంత్రుల సమక్షంలో చట్టం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని ధరణి చట్టం తో దానిని తొలగించారని వివరించారు ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొ%శీ%దించారని విమర్శించారు తాత ముత్తాతలు కొన్న భూమములను ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేసారు ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే సిలిండర్ సరఫరా చేయడం జరిగిందని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని కార్యక్రమలను అమలు చేసుకోవాలనీ త్వరలోనే వాటిని అమలు పరుస్తామని యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు.దీని ద్వార సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, తహసిల్దార్ వరలక్ష్మీ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆయా శాఖల అధికారులు,సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పంటల బీమా పునరుద్ధరణకు కసరత్తు

**- వానాకాలం నుంచి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన**

**- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం - రైతుల్లో చిగురిస్తున్న ఆశలు**



**వాంకిడి, ఏప్రిల్ 29:** రాష్ట్రంలో రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం తాజాగా పంటల బీమా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సందర్భంగా పంట బీమా అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని నెరవేర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత బుధవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంటల బీమా కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో రైతులు సంతోషిస్తు న్నారు. వ్యవసాయం పూర్తిగా ప్రకృతి మీదే ఆధారపడి ఉండటం తో బీమా తప్పనిసరిగా భావిస్తున్నారు. సాంకేతిక ఆధారంగా పంటల దిగుబడి అంచనాల రూపకల్పన, నష్టం జరిగే ప్రాంతాల వర్గీకరణ తయారీకి అధికారులు సిద్ధమయ్యారు. సాధారణంగా వానాకాలంలో సాగుచేసే పంటలకు బీమా ఉంటుంది. కానీ ప్రస్తుతం వానాకాలం, యాసంగిలో సాగుచేసే అన్నిరకాల ప్రధాన పంటలకు బీమా వర్తించేలా ప్రణాళిక రచిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకం అమలుతో 2018 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంటల బీమాను నిలిపివేసింది. దీంతో ఆరేళ్లుగా రైతులు పలురకాలుగా నష్టపోయారు. ఏటా ఏదో ఒక విధంగా రైతులకు నష్టం జరుగుతూనే ఉంది.

**- ప్రకృతి విపత్తుల ప్రభావం...**

జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఏటా వానాకాలం, యాసంగి సీజన్లో 4.46 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో వానాకాలంలో 4.45 లక్షల ఎకరాలు, యాసంగిలో 41వేల ఎకరాలు వివిధ పంటలను సాగు చేస్తున్నారు. అటు వానాకాలం, ఇటు యాసంగిలో ఏదో ఒక కారణంతో పంటల దిగుబడి తగ్గుతూనే ఉంది. కొన్ని రకాల పంటలకు కనీసం పెట్టుబడి కూడా చేతికందడంలేదు. జిల్లాలో నీటి వనరుల శాతం తక్కువే. దీనికి తోడు ప్రకృతి విపత్తులు రైతులపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఫసల్ బీమా అమలు జిల్లా రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చనుంది. బీమా ప్రీమియం చెల్లింపులోనూ రైతుకు భారాన్ని తగ్గించేలా చూస్తున్నారు 1.5 నుంచి రెండు శాతం వరకు ప్రీమియం చెల్లిస్తే మిగితా శాతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**- ఎనిమిదేళ్లుగా నిర్లక్ష్యమే....**

పంట బీమా పథకం రాష్ట్రంలో 2018 నుంచి అమలుకు నోచుకోవడంలేదు. దీంతో పంటలు నష్టపోయిన రైతన్నలకు ఎలాంటి బీమా పరిహారం అందడంలేదు. గతంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల్లో కొంతమందికి మాత్రమే పదిరూపాయలు చెల్లించి చేతులు దులుపుకున్నారు. చాలా మందికి నష్టపరిహారం అందక ఆర్థిక కష్టాలు పడిన దాఖలాలు ఉన్నాయి. అలాకాకుండా బీమా పథకాలను అమలు చేస్తే ప్రీమియం చెల్లించిన అన్నదాతలకు నష్టపరిహారం అందించే అవకాశం ఉంటుందని బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**- అమలైతే ఎంతో ఊరట...**

అతి, అనావృష్టితో పంటలు దెబ్బతిని రైతన్నలు ఆర్థికంగా నష్టపోతున్న ఘటనలు తరుచూ చూస్తునే ఉన్నాం. నీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోయినా, అకాల వర్షాలతో నీట మునిగినా, వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్నా, వన్యప్రాణుల దాడులతో పంటలు ధ్వంసమైనా, భారీఎత్తున తెగుళ్లు సోకినా బీమా పథకం రక్షణ కవచంలా పనిచేస్తుంది. పంట నష్టపోయిన ఇలాంటి సందర్భాల్లో అన్నదాతలకు బీమా ఎంతో ఊరట కలిగిస్తుంది. తక్కువ ప్రీమియం చెల్లించడం ద్వారా రైతులకు భరోసా కల్పించినట్లు అవుతుంది. ఎంతో ప్రాముఖ్యం గల బీమా పథకాన్ని నిర్లక్ష్యం చేకుండా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

## తూకం వేసిన ధాన్యాన్ని తొందరగా తరలించాలి

**మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి : ప్రభుత్వ విప్**

**కోనరావుపేట:ఏప్రిల్.29**



తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో హమాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటితోపాటు అన్ని వసతులు కల్పించాలని సూచించారు

**స్వయంగా నీటి రుచిని చూసిన విప్ కలెక్టర్**

మండలం లోని మర్తన్నపేట,(గొల్లపల్లి )గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కలెక్టర్ గ్రామస్తులతో మిషన్ భగీరథ నీరు సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు

## నిరుపేదలకు ఆర్థిక సహాయం



**కొనరావుపేట: ఏప్రిల్.29**

మండలంలోని కనగర్తి గ్రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు 1000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఈఓ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సహాయం అందించేందుకు తమ సంస్థ ఏర్పాటు చేశామన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా మొదటి విడతలో నిత్యవసర సరుకులు అందిస్తున్నామని రెండో విడతలో ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాల్లో తమ కార్యకలాపాలు కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జంగిటి సాగర్ సింగం సురేష్ దడిగ తిరుపతి బత్తుల రవి బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 29**

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో విలేకరుల సమావేశం.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ బ్రహ్మాండంగా విజయవంతం అయిందన్నారు.25 సంవత్సరాల రజతోత్సవ సభ కు భారీ ఎత్తున హాజరైన విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు, లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.సభకు ఎన్ని ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించినా సభను సూపర్ డూపర్ సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పైన, అలాగే ముఖ్యమంత్రి వ్యతిరేకంగా విధానాలపై విసిగిపోయి, కెసిఆర్ పై అభిమానం తో సభకు లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు.బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల అడుగు పెట్టిన సందర్భంగా రజతోత్సవ సభను నిర్వహించామని,ఈ రజతోత్సవ వేడుకలు సంవత్సర కాలం జరపాలనే ది కెసిఆర్ ఆలోచనన్నారు.